


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 520 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 12- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# హామీలను నెరవేర్చేనా?

**-పలు పథకాలకు నిధులు సాధించాలని ప్రజల వేడుకోలు**
**-నిధులు వచ్చినా పనులు వేగంగా పూర్తిచేయాలని విన్నపం**
**-అన్ని హామీలకు ఈ ఏడాది నిధులివ్వాలని డిమాండ్లు**

**-నేటి నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు**

,నల్లగొండ శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభంకానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేలా ఈ బడ్జెట్‌లో పథకాలు, నిధులు మంజూరు చేయిస్తారని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. సాధారణ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన స్థానిక హామీలకు కార్యరూపం ఇవ్వాలని కోరుతున్నారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత ఎన్నికల సందర్భంగా అభ్యర్థులుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రధాన హామీలపై ప్రత్యేక కథనం..



## వారి బాధలు పట్టవా.. రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్

నిజామాబాద్: పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు.



## కొండపర్తికి బ్రాండ్ ఇమేజ్ తెస్తాం

**-దేశానికి రోల్ మోడల్‌గా గ్రామాన్ని తీర్చిదిద్దుతాం**
**-కారం, మసాలా ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తాం**
**-దత్తత గ్రామ సందర్శనలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



## మరో రెండు నెలల్లో ఆర్ ఆర్ ఆర్ కు అనుమతులు గడ్కరీ హామీ

కొత్త ఢిల్లీ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థుల ప్రాణం తీసిన తివేగం..

హైదరాబాద్ : నర్సింగ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మూవీ టవర్ సమీపంలో ఓ కారు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండగా ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

## కేసీఆర్ జీతం నిలిపివేయండి.. కాంగ్రెస్ ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 11: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు.



## తెలంగాణ గ్రూప్-2 రిజల్ట్స్ వచ్చేశాయ్.. విడుదల చేసిన చైర్మన్ బుర్రా వెంకటేశం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో గ్రూప్ 2 ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. చైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. గతేడాది డిసెంబర్ 15,16 వ తేదీల్లో 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తుది కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లతో పాటు జనరల్ ర్యాంకింగ్‌ను కింద ఇచ్చిన లింక్‌ని ఉపయోగించి జాబితాలో తనిఖీ చేసుకోండి.గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ 2 టాపర్ కు అత్యధికంగా 447 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకులతో పాటు ఫైనల్ కీ కూడా విడుదలైంది. షీట్స్‌ను అధికారిక వెబ్‌సైట్లో టీఎస్‌పీఎస్సీ అందుబాటులో ఉంచింది.గ్రూప్ 2 ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి..







## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**
**-వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**-త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష**
**-తమ విధులను అశ్రద్ధచేస్తే చర్యలు తప్పవు**

(యాదాద్రి భువనగిరి), / చౌటుప్పల్ : వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు.

# ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లల్లో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**-విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం**

**-నిధుల కొరత ఉన్న హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నాం**

**-కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు**

**-ఉప్పల్‌లో మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు**

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ

హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నట్టుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపకుండా పనులు చేస్తున్నట్టుగా చెప్పారు. టీడీఆర్ అనేది కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిందేనన్నారు. ఆయన సమయంలో చేసిన అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని ఆరోపించారు. మంగళవారం ఉప్పల్, రామంతాపూర్ డివిజన్ లలో రూ. 42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మోతె శ్రీలత, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బండారు శ్రీవాణి, స్వర్ణరాజ్ శివమణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్ వార్డు కార్యాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఉప్పల్ తో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేశామన్నారు. నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైన అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. గత పాలకులు పట్టించుకోని కాలుష్య నివారణ,స్వచ్ఛమైన గాలి, వాతావరణంకు తోడు అభివృద్ధి వేగవంతం చేసేందుకే మూసి ప్రక్షాళన కు ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ప్రజలకు విద్య, వైద్యం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలకు దీటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యువత అభివృద్ధితో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని కూడా చేస్తున్నామన్నారు. గోదావరి, కృష్ణా జలాలతో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి జంట నగరాల దాహార్తి తీరుస్తామన్నారు. టిడిఆర్ కార్యక్రమం కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. టిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కానీ కేటీఆర్ వారికి సంబంధించిన అవినీతి బయటపడుతుందని విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. నిధుల కొరత వెంటాడుతున్నా, నిధులు లేకున్నా గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతిపక్షాల నిర్మాణాత్మకమైన సూచనలు, సహకారాన్ని తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేరు. అయినా సీఎం రేవంతన్న, మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి వివక్ష చూపకుండా.. ఉప్పల్ ప్రజల కోసం అభివృద్ధి పనులకు కావాల్సినన్ని నిధులు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈరోజు ఉప్పల్ నియోజకవర్గంలో మన ఉప్పల్, రామంతపూర్ డివిజన్లలో ఒకే రోజు సూమారు రూ.50 కోట్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధులు లేక ఇబ్బంది పడ్డ ఉప్పల్ నియోజకవర్గ వాసులకు సీఎం రేవంతన్న, శ్రీధర్ బాబు నేతృత్వంలో నిధులు మంజూరు అవుతున్నాయి. నేడు మన నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా చేపడుతూ సమస్యలను మంత్రిగా శ్రీధర్ బాబుగా తీరుస్తున్నారన్నారు. ఉప్పల్ సర్కిల్ లోని మూడు డివిజన్లల్లో ఏళ్ల తబరడి ట్రంక్ లైన సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరి కృషితో రూ.8 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఉప్పల్ వాసుల కోరిక మేరకు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఉప్పల్ భగాయత్ లో మొదలు పెట్టాలని మంత్రిని కోరారు. ఉప్పల్ భగాయత్ లో జాగా ఉంది కాబట్టీ.. దీనిలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలం, కావాల్సిన నిధుల విషయాన్ని ఇప్పటికే మీ దృష్టికీ తేవడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఈ పనులను కూడా చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద పలు పనులకు రూ.101 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల శంకుస్థాపనకు సీఎం రేవంత్‌రెడ్డి ని నియోజకవర్గానికి తీసుకు రావాలని, వారితో కలిసి మీరు ఈ పనులకు శంకుస్థాపన చేయాలని శ్రీధర్‌బాబుగారిని మనస్ఫూర్తిగా కోరుతున్నట్టుగా చెప్పారు. ప్రతి విషయంలోనూ సహకరిస్తూ వస్తున్న.. విప్ పట్నం మహేందర్ రెడ్డికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,డి పి ఆర్ ఓ, జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది, సీఐ గోవింద్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది,ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండపర్తికి బ్రాండ్ ఇమేజ్ తెస్తాం

**-దేశానికి రోల్ మోడల్‌గా గ్రామాన్ని తీర్చిదిద్దుతాం**

**-కారం, మసాలా ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తాం**

**-దత్తత గ్రామ సందర్శనలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

ములుగు, మార్చి 11 : గుజరాత్‌లోని ఓ కుగ్రామంలో పాల ఉత్పత్తిని ప్రారంభించి దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన అమూల్ సంస్థ తరహాలో ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఓ చిన్న అటవీ గ్రామమైన కొండపర్తికి కారం, మసాలా దినుసుల ఉత్పత్తితో బ్రాండ్ ఇమేజ్ సాధిస్తామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఈ ఉత్పత్తులకు అద్భుతమైన మార్కెట్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. మంగళవారం ఆయన తన దత్తత గ్రామమైన కొండపర్తిని సందర్శించారు. రూ. 1.45 కోట్ల నిధులతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, మిర్చి, మసాలా తయారీ, కుట్టుమిషన్ యూనిట్లను గవర్నర్ ప్రారంభించారు. పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు. గ్రామ కూడలిలో కుమ్రంభీం, బిర్సాముండా విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.ప్రధాని మోదీ వికసిత భారత్ సంకల్పానికి చిన్న గ్రామమైన కొండపర్తి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కొండపర్తిని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టుసాధించేలా దిశ సంస్థతో కలిసి వంద పాఠశాలల్లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. కొండపర్తిలో 150 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిన మిర్చి, పసుపు సాగు చేయిస్తామని చెప్పారు. గ్రామంలో వంద శాతం ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమం అనంతరం మేడారం సమ్మక్క, సారలమ్మ, వనదేవతల గద్దెలను దర్శించుకున్న గవర్నర్ పూజలు చేశారు.

## హామీలను నెరవేర్చేనా




**-పలు పథకాలకు నిధులు సాధించాలని ప్రజల వేడుకోలు**

**-నిధులు వచ్చినా పనులు వేగంగా పూర్తిచేయాలని విన్నపం**

**-అన్ని హామీలకు ఈ ఏడాది నిధులివ్వాలని డిమాండ్లు**

**-నేటి నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు**

,నల్లగొండ శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభంకానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేలా ఈ బడ్జెట్‌లో పథకాలు, నిధులు మంజూరు చేయిస్తారని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. సాధారణ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన స్థానిక హామీలకు కార్యరూపం ఇవ్వాలని కోరుతున్నారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత ఎన్నికల సందర్భంగా అభ్యర్థులుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రధాన హామీలపై ప్రత్యేక కథనం..

### కీలక హామీలు అమలవుతాయని ఆశాభావం

ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పూర్తిచేసి ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీరందించే ఎస్ఎల్‌బీసీ పథకానికి గత బడ్జెట్‌లోనూ భారీగా నిధులివ్వడంతో పాటు 2019 నుంచి నిలిచిన పనులను ఇటీవలే ప్రారంభించారు. అయితే టన్నెల్ పనుల్లో ప్రమాదం నెలకొనడంతో ప్రస్తుతం పనులు నిలిచినా, త్వరలో ప్రారంభిస్తామని మంత్రులు ప్రకటించారు. ఏఎమ్మార్పీ కింద ప్రధాన కాల్వను విస్తరించి లైనింగ్ చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టుల్లో భాగమైన బ్రాహ్మణవెల్లంల ఎత్తిపోతల పనులు పూర్తికాగా, కాల్వల పనులు వేగంగా సాగుతున్నాయి. వచ్చే ఆరేడు నెలల్లో ఈ పథకం పూర్తిగా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చేలా పనులు పూర్తిచేస్తారని ఆశిస్తున్నారు. వీటితో పాటు డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మాణంలో ఉన్న ఏడు రిజర్వాయర్ల పనులు చురుగ్గా సాగుతుండగా, మునుగోడు నియోజకవర్గంలో కాల్వల పనులు వేగంగా పూర్తవుతున్నాయి. ఈ పథకానికి నీరందించే ఏదుల–డిండి అనుసంధాన పథకానికి భారీగా నిధులు తెచ్చి పనులు పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు. వీటికితోడు మూసీ కాల్వలైన పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, అసిఫనహర్, తదితర కాల్వలు ఇప్పటికే రూ.450కోట్ల నిధులు మంజూరవగా, ఈ పనులన్నింటినీ త్వరలో చేపట్టేందుకు అవసరమైన ఒత్తిడిని ఎమ్మెల్యేలు తీసుకురావాలని కోరుతున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకాన్ని దశలవారీగా పూర్తిచేయాలని, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గాల్లో చేపట్టిన ఎత్తిపోతల పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు మరింత సీరియస్‌గా దృష్టిసారించాలని కోరుతున్నారు. వీటితో పాటుగా ఇతర హామీలను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు మననం చేసుకొని నిధులు సాధించడంతో పాటు, పనుల పురోగతికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా పెండింగ్ ఉన్న డబుల్‌రోడ్ల నిర్మాణాలు, సింగిల్‌రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నారు.

### భువనగిరి నియోజకవర్గం

బీబీనగర్ ఎయిమ్స్‌లో ఇన్‌పేషంట్ వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.నందనంలో నీరా తాటి ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది.

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీని నెరవేర్చాల్సి ఉంది.

జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

పోచంపల్లి, భువనగిరి ఖిల్లాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే ప్రణాళికను అమలుచేయాలని స్థానికులు కోరుతున్నారు. మునుగోడు నియోజకవర్గం శేషిలేటి ఫీడర్ ఛానల్, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులు పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు.మునుగోడు మండల కేంద్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు, చౌటుప్పల్‌లో డిగ్రీ, ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది.మునుగోడు పీహెచ్‌సీని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్‌కు హామీ ఇచ్చారు.నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న కంపెనీల్లో స్థానికులకు ఉపాధి కల్పించే అంశంపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.రాచకొండ గుట్టల్లో సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలిప్పిస్తామనే హామీ నెరవేర్చాల్సి ఉంది.నకిరేకల్ నియోజకవర్గం అమ్మనబోలు, వెలిమినేడు మండలాల ఏర్పాటు డిమాండ్ ఉంది.

రామన్నపేట ఏరియా ఆస్పత్రి 100పడకలకు అప్‌గ్రేడ్‌కు హామీ ఇచ్చారు.నకిరేకల్‌లో పలు పరిశ్రమల ఏర్పాటు, వీటి ద్వారా యు వతకు ఉపాధి కల్పించాలని యువకులు కోరుతున్నారు.పోటీపరీక్షల నిమిత్తం విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేయాల్సి ఉంది.ఆలేరు నియోజకవర్గం100 రోజుల్లోపు ఆలేరును రెవె న్యూ డివిజన్‌గా మారుస్తామని ఎమ్మె ల్యే ఇచ్చిన హామీని నెరవేర్చాల్సి ఉంది.ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు సాగు, తాగు నీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సి ఉంది.యాదగిరిగుట్టపై స్థానికులకే ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది.పలు కల్వర్టులపై బ్రిడ్జిల నిర్మా ణాన్ని పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రజ లు కోరుతు న్నారు.

## వారి బాధలు పట్టవా..

## రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్

నిజామాబాద్: పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు.క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## కేసీఆర్ జీతం నిలిపివేయండి.. కాంగ్రెస్ ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 11: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని.. అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆడబిడ్డల జోలికొచ్చారో..

ఇక ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూ.. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనను కించపరిచే అవకాశం ఉందని, హేళన చేసే ఛాన్స్ ఉంది కాబట్టే ఆయన అసెంబ్లీకి రావడం లేదని చెప్పుకొస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ర్యాగింగ్ చేస్తారనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు పదే పదే అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తున్నారనేది బీఆర్ఎస్ నేతల మాట.దీనిపై హస్తం నేతలు మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా ఆయనను ర్యాగింగ్ చేసే అవకాశం లేదని.. ప్రతిపక్ష నేతగా, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద ఇస్తామని తెలిపారు. అలాగే కేసీఆర్ ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకుంటామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కొద్దిసేపటి క్రితమే స్పీకర్‌కు కాంగ్రెస్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. దీన్ని పరిశీలించాల్సిందిగా అసెంబ్లీ సెక్రటరీకి రికమెండ్ చేస్తూ స్పీకర్‌కు లేఖను పంపించారు.

## తెలంగాణ గ్రూప్-2 రిజల్ట్స్ వచ్చేశాయ్..

## విడుదల చేసిన చైర్మన్ బుర్రా వెంకటేశం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో గ్రూప్ 2 ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. చైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. గతేడాది డిసెంబర్ 15,16 వ తేదీల్లో 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తుది కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లతో పాటు జనరల్ ర్యాంకింగ్‌ను కింద ఇచ్చిన లింక్‌ని ఉపయోగించి జాబితాలో తనిఖీ చేసుకోండి.గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్–2 పోస్టుల భర్తీకి నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ 2 టాపర్ కు అత్యధికంగా 447 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకులతో పాటు ఫైనల్ కీ కూడా విడుదలైంది. షీట్స్‌ను అధికారిక వెబ్‌సైట్లో టీఎస్‌పీఎస్సీ అందుబాటులో ఉంచింది.గ్రూప్ 2 ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి..

## మరో రెండు నెలల్లో ఆర్ ఆర్ ఆర్ కు

## అనుమతులు గడ్కరీ హామీ

కొత్త ఢిల్లీ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కొత్త డిల్లీలో నేడు గడ్కరీతో మంత్రి భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి–భువనగిరి–చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. దాదాపు 95 శాతం భూసేకరణ కూడా పూర్తయిందని, రూ. 1000 కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారని తెలిపారు.

హైదరాబాద్ %–% విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ ఆదేశించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతోందని, దీంతో గుడిమల్కాపూర్ నుంచి విజయవాడకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులకు గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

## విద్యార్థుల ప్రాణం తీసిన అతివేగం..

హైదరాబాద్ : నర్సింగ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మూవీ టవర్ సమీపంలో ఓ కారు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండగా ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతులను పోర్టు మార్టంకు తరలించారు.కాగా, కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులు బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న.. వివేక్ రెడ్డి, సృజన్, కార్తికేయ, హిమ్ సాయి, శ్రీకర్ మరియు హర్షవర్ధన్‌గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**-వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**-త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష**

**-తమ విధులను అశ్రద్ధచేస్తే చర్యలు తప్పవు**

(యాదాద్రి భువనగిరి), / చౌటుప్పల్ : వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో మంచినీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ పై సమీక్షా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ%ౌ% బోర్‌వెల్స్, హ్యాండ్‌పంప్‌లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకుల పరిస్థితి, లీకేజీలపై పరిశీలన చేసి ట్యాంకుల మరమ్మతులు, క్లీనింగ్ పనులు చేయించాలని, విధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మండలంలోని గ్రామాల వారీగా మంచినీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులను అరా తీశారు.

# రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**-పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**వరికుప్పల వెంకన్నపిలుపు**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఈనెల 19 20 తేదీలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంగా రైతాంగ సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాటంలో 4500 మంది అమరులై సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఆ పోరాట చరిత్రకు నేటి తరానికి సాక్షులుగా నిలబడ్డ అమర జీవులు మాజీ ఎంపీ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ సూర్యాపేట జిల్లా ఎర్రజెండా ముద్దుబిడ్డలు కావడం మనకు ఎంతో గర్వకారణం అని అన్నారు. సామాజిక న్యాయం కమ్యూనిస్టుల ఐక్యత కోసం1984 లో ఏర్పడిన ఎం సి పి.ఎం,.ఏం. సిపిఐ, ఎంసిపిఐయు విస్తరించి జనత ప్రజాస్వామ్య విప్లవ సాధనకై పనిచేస్తూ నేడు దేశంలోని 13 రాష్ట్రాలకు విస్తరించి జాతీయ ప్రధాన కార్యదర్శిగాకామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలకు విస్తరించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ గాధగోని రవి నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ బి.ఎన్ ఓంకార్ కలలుగన్న కమ్యూనిస్టుల ఐక్యత కోసం ఎంసిపిఐయు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ ఓంకార్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో శాంతి భద్రతలపై జరిగిన చర్చలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై రెండున్నర గంటలు అనర్గళంగా అసెంబ్లీలో ప్రసంగించిన అసెంబ్లీ టైగర్, పోరాటాల పులిబిడ్డ కామ్రేడ్ భీమిరెడ్డి పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారథిగా రాష్ట్రపతి అవార్డు అందుకొని సాగునీరు తాగునీరు పేద ప్రజలకు అందించాలని ఆరాటపడి పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదటగా ఏడు కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసి ఆ తర్వాత 9 కమ్యూనిస్టు పార్టీలకు కన్వీనర్ గా వ్యవహరించిన చరిత్ర ఓంకార్ దని ,సామాజిక న్యాయంతో అణగారిన కులాలు, అట్టడుగు వర్గాలు అధికారంలోకి రావాలని లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర బిఎన్ దని తెలిపారు. రెండు రోజులు జరిగే క్లాసులకు వివిధ కమ్యూనిస్టుల కార్యక్రమం ఏం.సీసిపిఐయు కార్యక్రమం నిబంధనావలి ఎత్తుగడల పందాపై జరిగే ఈ క్లాసులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న జిల్లా కమిటీ సభ్యులు నలుగురి రమేష్ వేముల పెద్ద నరసయ్య, లింగంపల్లి ఓంకార్ మోరపాక ఉగ్రయ్య నూక పంగు వైభవ్, లింగంపల్లి పంచాయతీ రాజ్, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కస్తాల శ్రవణ్ కుమార్ మరణం పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి దిగ్భ్రాంతి కి గురయ్యారు. మంగళవారం మంత్రి హుజూర్ నగర్ చేరుకొని మాజీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ పార్థివ దేహం పై మూడు రంగుల జెండా ఉంచి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలం ఉన్న రోజుల్లో ఆయన ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశారని, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ఈరోజు మనకు దూరం అవటం చాలా బాధాకరమని అన్నారు. శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, శ్రవణ్ కుమార్ పిల్లల కు విద్య అందించే బాధ్యత తీసుకుంటానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.

# దేవరకొండ పట్టణంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి సంబాజీ మహారాజ్ 336వ వర్ధంతి వేడుకలు...



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ పట్టణం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోఛత్రపతి సంబాజీ మహారాజ్ 336వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినవి.అయన చిత్ర పటానికి పూలమాలలు వేసిశ్రద్ధాంజలిగటించారు.ఈసందర్భంగా సామాజిక వేత్త, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ తనయుడు చిన్ననాటి నుంచి యుద్ధభూమి ప్రచారాలకు, రాజకీయాలకు గురి అయ్యారు.మరాఠ సామ్రాజ్యమునకు రాజు అయినటువంటి సమయంలో ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లినారు.సమాజం లో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు అయనను ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో చోళ్ళేటి భాస్కర చారి, వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేష్, తూటుపల్లి శ్రీను, మాకం చంద్రమౌళి, గండూరి లక్ష్మణ్, సురకారం దశరథం గౌడ్, లైబ్రరీ శారదా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోపతి గ్రామపంచాయతీలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై కార్యక్రమం



అక్షర విజేత కొనిజర్ల :

కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ లో ప్రజలు ఆరోగ్య కార్యక్రమాలు ఈరోజు పెద్దగోపతి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో రెండు మూడు కేంద్రాలలో ఎన్ .వి . గిరిజాంబ మరియు నాగేళ్ల అలివేలు మంగమ్మ వారి ఆధ్వర్యంలోపరిశుభ్రత,కార్యక్రమంలో పాల్గొన్న పెద్దగోపతి ఏఎన్ఎం భూక్య పోలమ్మ మరియు కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్. పిల్లలకు పరిశుభ్రత కార్యక్రమాన్ని గురించి,పిల్లలు భోజనం చేసేటప్పుడు మరియు బయటికి పోయేచ్చేటప్పుడు చేతులు కాళ్లు శుభ్రంగా ఉంచుకోవాలని రోజుకి పదిసార్లు చేతులు హ్యాండ్ వాష్ చేసుకోవాలని వారు తెలిపారు అదేవిధంగా ఇంటి ఆవరణలు ముందు కానీ ఇంట్లో కానీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వేసవికాలంలో చిన్నపిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని త్రాగే మంచినీరు ఎక్కువగా తాగాలని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తడికమల్ల సుశీల ఆశా వర్కర్, డి పద్మ ఆశ అంగనవాడి ఆయాలు మర్రి రాణి, అరికొట్ల జయమ్మ, యాకోబు ఇతరులు మరియు గ్రామ పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కెసిఆర్ కు పేరు వస్తుందని దుర్బుద్ధితోనే నీళ్లు ఇవ్వడం లేదు.

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు కుదేలయ్యాయి.**

**- మళ్లీ కెసిఆర్ రావాలని ప్రజలు భావిస్తూరు...కెసిఆర్ అసెంబ్లీకి వస్తానంటే సంతోషపడుతున్నారు.**

**-ఎండిన పంటలకు నీరు విడుదల చేయాలని నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని కోరుతూ త్వరలో బిఆర్ఎస్ కార్యాచరణ**

**-మాజీ ఎంపీ సూర్యపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధిజి

కాలేశ్వరం ఒక పిల్లర్ కూలితే దాని రిపేరు చేయించి రైతులకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా బాగు చేయిస్తే కెసిఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని దుర్బద్ధతితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీళ్లు ఇవ్వకుండా రైతుల పంట పొలాలను ఎండబెడుతున్నాడని మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు వదిలేలయ్యాయని ముఖ్యంగా వ్యవసాయం పూర్తిగా నష్టాల్లో ఉందన్నారు. రాష్ట్రంలో నీళ్లు లేక లక్షలా ఎకరాలు ఎండిపోతున్నాయని ఉమ్మడి జిల్లాలో ఎస్సారెస్పీ కింద తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో పంటలు పండక్క పశు వులను మేపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలన ఆగమ్య గోచరంగా ఉందన్నారు. ఇటీవల మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు మా మాజీ ఎమ్మెల్యేలు రైతుల పంట పొలాలను సందర్శించారని అలాగే జిల్లా పార్టీ పక్షాన పంట నష్టపరిగాలని అంచనావేసి వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కరెంటు విషయానికి వస్తే వచ్చేది పోయేది తెలవడం లేదని రైతులకు ఎరువుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా మూడు వేల పది కోట్లు ఇవ్వాల్సి ఉండగా 1800 కోట్లు ఇచ్చి ఎగనామం పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 1,52,000 కోట్ల అప్పు చేసిందని నిర్దిష్టంగా దేనికి ఖర్చు చేసే మనదే చెప్పలేదని నాడు కేసీఆర్ అప్పు చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని దానిపై రాబడి సృష్టించాడన్నారు. రేవంత్ రెడ్డి అప్పుచేసి కాంట్రాక్టర్లకు ఇచ్చాడు తప్ప ప్రజల కోసం ఏమి చేయలేదని 2014కు ముందు ఉన్న పరిస్థితి ఇప్పుడు పునరావృతం అవుతుందన్నారు. మళ్లీ కెసిఆర్ వస్తేనే మంచి రోజులు వస్తాయని ప్రజలు భావిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు యువత ఉద్యోగులు ఎవరు సంతోషంగా లేరన్నారు. అధికారంలో వచ్చే ముందు ఆరు గ్యారెంటీలని ప్రగల్భాలు పలికి ఇచ్చిన ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. బి ఆర్ ఎస్ కు అధికారం ముఖ్యం కాదని పదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే కెసిఆర్ దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని అలాంటి పాలన ప్రజలు మిస్ అయ్యారన్నారు. గురుకులాల్లో నేటి వరకు 45 మంది విద్యార్థులు చనిపోయారని 456 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం కేసీఆర్ సమయం ఇచ్చారని ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యలపై నిలదీసేందుకు అసెంబ్లీకి వస్తాననడం పట్ల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి నష్టపరిహారం ఎకరానికి 30,000 అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్యమించేందుకు జిల్లా పార్టీ తరపున త్వరలో కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసి జిడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు, జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు ఆకుల లవకుశ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు.





**-రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎంఎస్పీ జాతీయ నాయకులుమంద కుమార్ మాదిగ హెచ్చరిక.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేశాకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ములుగు కలెక్టరేట్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎం ఆర్ పిఎస్. వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండవ రోజు జరిగిన నిరసన దీక్ష కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ,ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణలో మాదిగల, మాదిగ ఉప కులాల సామాజిక కుల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి అలు పెరుగని పోరాటాలు చేయడం జరుగుతుందని, అందులో భాగమే ఎస్సీ వర్గీకరణ పోరాటమని అన్నారు. ఆగస్టు1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల మాదిగ ఉపకులాలు ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా, ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల మాదిగలకు, మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాలలకు తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును నీరు కార్చడం వల్ల మాదిగలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. కమిటీల, కమిషన్ల పేర్లతో వర్గీకరణ బిల్లును కాల యాపన చేయడం సరి కాదని అన్నారు. నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పు కట్టుబడి ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆచరణలో అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో జరగ బోయే ఉద్యోగ నియామకాల ను ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేసిన తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 అదేవిధంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. 12వ తేదీన బుధవారం నుండి ప్రారంభమయ్యే తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి మద్దతు తెలిపారు.ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్, ఎమ్మార్పీఎస్ మలుగు జిల్లా నాయకులు రొంటా ల బిక్షపతి,మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్గురి నవీన మాదిగ, ఎంఎస్పి ములుగు మండల అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ , నేస్తం ఫౌండేషన్ వ్యవస్థా పకులు నక్కరాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు ఈర్ల రాజేష్ మాదిగ,చిలువేరు రమేష్ మాదిగ , జేరిపోతుల రామచందర్ మాదిగ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్





## -ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై జిల్లా అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో ఏ జిల్లా కూడా శాఖల వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం రాష్ట్రంలో మరెక్కడ జరగలేదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. జిల్లా లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు రాంబాబు నాయక్ ,జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలెక్టర్కు అభినందనలు తెలిపారు.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామాన్ని నిలుపుతాం





## - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం, కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించు కోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రం లో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు.మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీశబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా



మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూలి ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినంద నీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుండు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాస రావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వల ద్వారా నీరు రాక చెరువులలో నీరు లేక ఎండుతున్న పంటలు

## -13వ తారీకు రైతులతో మహాధర్నా

## -ధర్నాకు అనుమతి ఇవ్వండి బీఆర్ఎస్ నాయకులు

అక్షర విజేత కొండపాక

పంటలన్నీ నీరు లేక ఎండిపోతున్నాయి. కళ్ళముందటే వేసిన పంటలు ఎండిపోతుంటే రైతులు బావురమంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఏమి పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలని అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని ఈ నెల 13న రాజీవ్ రహదారిపై రైతులతో ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని దానికి అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు నూనె కుమార్, రాగలదుర్గయ్య, మహిపాల్ రెడ్డి,పెద్దంకుల శ్రీనివాస్ లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాలకు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో కొండపాక మండలంలో తపాస్ పల్లి కాలువ ద్వారా చెరువులను నింపి పంటలను కాపాడమని ప్రస్తుతం కొండపాక మండలానికి తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి చుక్కనీరు రావడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 13న ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు వారు పేర్కొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ముగింపు గడువు పెంచాలి.

## -ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో ఎల్ఆర్ఎస్ వసూలు చేయాలి.

## -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రియల్ ఎస్టేట్ సంఘం రాష్ట్ర నాయకులు జెలమోని రవీందర్ ముదిరాజ్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎల్ఆర్ఎస్ మున్సిపాలిటీలో మార్చి 31వ తేదీ లోపు చెల్లించాలని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రియల్ ఎస్టేట్ సంఘం రాష్ట్ర నాయకులు జెలమోని రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి రిజిస్ట్రేషన్ శాఖ అంటుంది. ఎల్ఆర్ఎస్ కు రిజిస్ట్రేషన్ కు సంబంధం లేదు కావాలని ప్రభుత్వము రిజిస్ట్రేషన్ శాఖ నాటకాలాడుతుంది అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 250 గజాల నా ప్లాట్ కు 2024లో ఎల్ఆర్ఎస్ 83,773/- రూపాయలు వచ్చింది. అదే ప్లాట్ కు ప్రభుత్వం 25 శాతం తగ్గించాక నేడు చుస్తే 71,000/- రూపాయలు చూపించింది, అదే ప్లాట్ కి డబ్బులు కట్టడానికి వెళ్తే 31,000/-రూపాయలు చూపిస్తుంది డబ్బులు కడదామంటే కంప్యూటర్ యాక్సెప్ట్ చేయడం లేదు. ఇదంతా చూస్తుంటే ఒక గందరగోళంలో ఉంది. ప్రభుత్వము మార్చి 31వ తేదీ లోపు కట్టాలి అని చెబుతుంది, ప్రభుత్వానికి ఒకసారి చెల్లించిన డబ్బులు మళ్ళీ తిరిగి రావు, ఈ గందరగోళం మధ్య పేద ప్రజలు డబ్బులు చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి ఎల్ఆర్ఎస్ ముగింపు గడువు పెంచాలి అని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ నమూనా ఇంటి, నాణ్యతను పరిశీలించిన, మునగాల మండల , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొప్పుల జైపాల్ రెడ్డి.



అక్షర విజేత మునగాల

మండల కేంద్రంలో, నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటిని, పరిశీలించి, నాణ్యతను పాటించాలని, వివరించిన జైపాల్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో వారివెంట, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మండల ఉపాధ్యక్షులు సామేలు, గ్రామశాఖ అధ్యక్షులు ఈదారావు,నాయకులు సైదిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# బాలికలను చదివించాలి బాలికలను రక్షించాలి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

బాలికలను చదివించాలని వారి రక్షణ కోసం మరింత జాగ్రత్త వహించాలని మహిళా



సాధికార త జిల్లా కోఆర్డినేటర్ ఎం చైతన్య అన్నారు. మంగళవారం చివ్వెంల మండలం వట్టికంపాడులో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచ్చావో భేటీ పడవో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పిల్లలు పై సోషల్ మీడియా వలన జరిగి నష్టాలు గురించి తెలియజేయడం జరిగింది, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం,సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి సోదాహరణగా వివరించడం జరిగింది., టోల్ ఫ్రీ చైల్డ్ లైన్ నెంబర్ 1098 ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలు పని లోపెట్టుకోవడం, అక్రమ రవాణా, చైల్డ్ మ్యారేజ్, సఖి సెంటర్ ద్వారా 181ద్వారా మహిళా కు కలిగే ఇబ్బంది గురించి 5 రకాలసర్వీస్ గురించి,104567 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వయో వృద్ధులు కు కలిగే ఇబ్బంది గురించి, వివిధ రకాల యాక్ట్ గురించి చెప్పడం జరిగింది. మహిళా సాధికరిత కేంద్రం భేటీ బచావో బాలికను రక్షిద్దాం - భేటీ పడవో బాలికలను చదివిద్దాం వాటితో పాటు మహిళా సమస్య మీద మహిళా కు వివిధ రకాల కేంద్రం ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం ద్వారా లభించు ఫైనాన్సియల్ స్కీం గురించి వీటి పాటు మహిళా మీదా పని ప్రదేశం జరిగే ప్రయివేట్, ప్రభుత్వం రంగాలలో లైంగిక వేధింపు గురించి తెలిపారు,ఈకార్యక్రమం లో భాగం గా 9, 10 వ తరగతి బాలికల భేటీ బచావో భేటీ పడవో లోగో కలిగిన ఫ్లాంక్స్ (స్టడీ పాడ్స్ ) పాటు 9 వ తరగతి బాలికల శాంటరీ పాడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా సాధికరిత డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఎం చైతన్య తో జెండర్ స్పెషలిస్ట్ జే. రేవతి వినోద్, అసిస్టెంట్ అకౌంటెంట్ ఎం. క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయుడు జే శ్రీనివాస్ , ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్.. యువకుడు మృతి

అక్షర విజేత తిరుమలాయపాలెం



ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటన మండలం లోని ఏనేకుంట తండా గ్రామ శివారు లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.పనిమీద బైక్‌పై బయటకు వెళ్లిన తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండాకు చెందిన సోములు నాయక్ (30) మృతుడికి భార్య, నెలల బాబు ఉన్నాడు , మండలం లోని ఏనెకుంట తండా చెందిన కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చి ఢీకొట్టిండం తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తిరుమలాయపాలెం అదనపు ఎస్సై రామలింగారెడ్డి వెల్లడించారు.

## మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం పన్నులు అడగవద్దు.

### -పన్నుల పేరుతో మార్కెట్ లేని సమయంలో పేద ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.

### -బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కనీస మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం పన్నులు వసూలు ఎలా చేస్తుంది అని ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ సాగర్ మార్చి 31 లోపు 100 పన్నులు వసూలు చేస్తామని, బకాయిలతో కలిపి 11.78 కోట్లు రావాల్సి ఉందని, 2024-25 సంవత్సరానికి గాను 3.50 కోట్లు వసూలు చేశామని ఈ నెలాఖరులోపు బకాయిలు చెల్లించకపోతే మున్సిపల్ సేవలు బంద్ చేస్తామని కమిషనర్ చెప్పడం చాలా విచారంగా ఉందని, మున్సిపల్ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు పన్నులు పెంచారే కానీ కనీసం మేజర్ గ్రామపంచాయతీలో ఉన్న వసతులు కూడా లేవని, మున్సిపాలిటీలోని వీధుల్లో కనీసం వారం రోజులకు ఒకసారి కూడా చెత్త బండ్లు రావడంలేదని, మున్సిపాలిటీ జనాభా ప్రకారం త్రాగునీరు అందడం లేదని, ఇప్పటివరకు సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేదని, మున్సిపల్ లో పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి పార్కులు లేవని, మండుతున్న వేసవితో భూగర్భ జలాలు అంతరించి నీటి కొరత ఏర్పడిందని ఈ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ఏ విధంగా పన్నులు వసూలు చేస్తారని అన్నారు. మున్సిపల్ సేవలు బంద్ చేస్తామని హెచ్చరించడం శోచనీయం అని మున్సిపల్ కమిషనర్ ఇలాంటి వాఖ్యలు చేయడం వల్ల మున్సిపల్ ప్రజలు భయ ఆందోళనలకు గురవుతున్నారని, అసలే మార్కెట్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి సమయంలో ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని డిమాండ్ చేశారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్ కు అభినందనల వెల్లువ

### -వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

అక్షర విజేత వర్ధన్నపేట

యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు





భానుప్రసాద్ స్వాతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని భానుప్రసాద్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేరుకొని దంపతులను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సురారాపు నిరంజన్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు విలసారపు వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మక్సుధ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండి ప్రారంభం కావాలి

### - ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ పాలడుగు శ్రీనివాస్

అక్షర విజేత పటాన్చెరువు



మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండి ప్రారంభం కావాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ పాలడుగు శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఓ యు పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాసును ఉన్నత విద్యా మండలి చైర్మన్ మరియు పలువురు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటో ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నన్ను సన్మానించిన ముఖ్య అతిథులకు , మహిళలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు , అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ప్రధానంగా మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండి ప్రారంభం కావాలని ఆయన అన్నారు. ఇంట్లో ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని ఆయన కోరారు. నేటి సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాల్లో పురోగమించేలా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన కోరారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో మహిళలు కీలక స్థలాల్లో అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అతిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు





### -ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం.

### -కేవీపీఎస్ ఖమ్మం జిల్లాస్థాయి సమావేశంలో,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు.

అక్షర విజేత ఖమ్మం :

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ లు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు .ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళు లర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ- జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు కేవీపీఎస్ జిల్లా నాయకులు మాచర్ల భారతి బండి రమేష్ లు మాట్లాడుతూ-కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల సాగర్, కొమ్ము శ్రీను నకిరేకంటి చిరంజీవి సర్వేశ్వర్ రావు నరేష్ పగిడికత్తుల నాగేశ్వర్ రావు మద్దాల ప్రభాకర్ ఎస్ కె సైదులు, భద్రయ్య తిరుమల్ రావు,ఏర్పుల రాములు ఐద్వా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు బండి పద్మ ఎం డి బషీర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నందిపాటి పావని, నకిరేకంటి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు





అక్షర విజేత ఖమ్మం:

పదవ డివిజన్ చైతన్య నగర్ ఎన్.టి.ఆర్ బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కేరళ నుంచి విచ్చేసిన తంత్రివర్యులు బ్రహ్మశ్రీ తక్కే కోరమంగళం దామోదరన్ నంబూత్రి, పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ పాకతిల్లం నారాయణన్ నంబూత్రి గారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆచార్యవరణం, పుణ్యాహవాచనం కార్యక్రమాలతో ప్రారంభించినట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు తెలిపారు. ప్రతిష్టా కార్యక్రమాల్లో భాగంగా బింబ పరిగ్రహం, క్షేత్ర పరిగ్రహం, వాస్తుబలి, వాస్తు హోమం, రాక్షోఘ్న హోమం, వాస్తు కలశపూజ మరియు ప్రసాద శుద్ధి కార్యక్రమాలను కేరళ నుంచి విచ్చేసిన 21 మంది పూజారులు తాంత్రిక పద్ధతులతో నిర్వహించారు. మంగళవారం ఉదయం ఐదున్నర గంటలకు మహాగణపతి హోమం, శాంతి హోమం, ప్రాయశ్చిత్త హోమం, ఐకమత్య సూక్త హోమం భక్తులకు కనులవిందుగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆలయ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాల్లో చైర్మన్ మేకల హనుమంతరావు తో పాటు సభ్యులు అట్లూరి మధు, టి వి పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరరావు, మహేశ్వరం శ్రీధర్ బాబు గురుస్వాములదంపతులు కంకణాలు ధరించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమలలో పాల్గొంటున్నారు. దేవాలయంలో ప్రతిష్టించే అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహం చైర్మన్ మేకల హనుమంతరావు కుటుంబ సభ్యులు, విగ్నేశ్వర స్వామి వారి విగ్రహం పొన్నం వీర వసంత కుమార్ కుటుంబ సభ్యులు, నాగరాజ స్వామి విగ్రహం పదవ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు కుటుంబ సభ్యులు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం టి. వి. పుల్లంరాజు కుటుంబ సభ్యులు, మాలికాపురత్తమ్మ అమ్మవారి విగ్రహం, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్ తండ్రి బాబురావు కుటుంబ సభ్యులు, సర్ప స్వామి కడుత స్వామి మరియు ద్వారపాలకుల విగ్రహాలు అట్లూరి మధు కుటుంబ సభ్యులు సమర్పించినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం కార్యక్రమాల్లో భాగంగా ఆలయం లో ప్రతిష్ట ప్రతిష్టించనున్న విగ్రహాలను జలాధివాసంలో ఉంచి బింబశుద్ధి కలశ పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా భగవతి సేవ ( అమ్మవారి పూజ) కార్యక్రమం కనులవిందుగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమాలలో 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్, సభ్యులు పొన్నం వీర వసంత కుమార్, ఆలస్యం నారాయణరావు, వెంపటి సత్యనారాయణ, వేజెండ్ల రవీంద్రబాబు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల









**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**-కుటుంబ అభివృద్ధికి పునాది లాగా సొంతిల్లు పని చేస్తుంది.**

**-4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల.**

**-రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.**

అక్షర విజేత వైరా :

ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు సైతం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదలకు 4 విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సొంత ఇండ్లు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని జనవరి 26న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పుణ్యపురం గ్రామంలో 5 కోట్ల 50 లక్షల రూపాయల ఖర్చుతో 108 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసుకొని, నేడు నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించామని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని మంత్రి తెలిపారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 21 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. మార్చి చివరి నాటికి రైతులందరికీ తప్పనిసరిగా రైతు భరోసా నిధులు అందుతాయని మంత్రి తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని మంత్రి గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ధరణి రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొని వచ్చామని, 11 వేల 600 కోట్లతో 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణం చేపడుతున్నామని, మన వైరా నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు స్థానికంగా ఇసుక తెచ్చుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడి పెట్టలేని వారికి మహిళ సంఘాల ద్వారా సాధారణ వడ్డీకి లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు కలెక్టర్ తీసుకున్న చర్యలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గురించి మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కేవలం ఒక ఇంటిగా కాకుండా కుటుంబం ఆశలు దీనిపై ఉంటాయని గుర్తుంచుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా పని చేస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు.మన సొంత ఇండ్లు నిర్మించుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, అంతే జాగ్రత్తగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. గత 2 నెలల నుంచి లబ్ధిదారులకు, మేస్త్రీలకు పలు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శిక్షణ కార్యక్రమాలు అందించామని, ప్రభుత్వం అందించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ నాణ్యమైన ఇండ్లను నిర్మించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో మనకు ఇచ్చిన లక్ష్యం మేరకు 3 వేల ఇండ్ల మార్కింగ్ పూర్తి చేశామని, ప్రతి లబ్ధిదారుడు , మేస్త్రీతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వాడుకుంటూ సొంతింటి కలను నిజం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు సొంత ఇల్లు అందిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన శక్తితో సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు వైరా మండలంలో ఈశాన్యం వైపు ఉన్న పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకున్నామని తెలిపారు. పుణ్యపురం గ్రామంలో దాదాపు 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో సిరిపురం నుంచి పుణ్యవరం వరకు రోడ్డు మంజూరు చేసామని, అదేవిధంగా గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా క్రింద గ్రామంలో 511 మంది రైతులకు అధికారులు 66 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు అందించామని అన్నారు. మన గ్రామంలో 149 మంది రైతులకు కోటి 34 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు పుణ్యపురం గ్రామస్తులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

**-పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా పంటకు సాగునీరు అందేలా కృషి చేస్తా**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



అక్షర విజేత వర్ధన్నపేట

పర్వతగిరి రిజర్వాయర్ ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు నీళ్లు అందడం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రిజర్వాయర్ సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేయడంతో ఇరిగేషన్ అధికారులను మందలించి సంబంధిత ఉన్నతాధికారులతో,జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని,త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,మండల,గ్రామ స్థాయి నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా



అక్షర విజేత వర్ధన్నపేట

క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలు బండౌతపురం గ్రామ యూత్,అంబేద్కర్ యూత్ సభ్యులకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చీటూరి అశోక్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు చీటూరి రాజు,గ్రామ మాజీ సర్పంచ్ దానియేలు,సలీమ్,శివ కుమార్,సృజన,నరేష్, సుధీర్,అభిషేక్,మణి,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ ఆర్ సి. సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా నామ వేణు.

**-నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సూర్యాపేట జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా నామ వేణును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెహేందికార్ సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు కోటాచారి తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నామ వేణు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా నామ వేణు నియామకంతో జిల్లాలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మిస్తాం

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నాం**

**-యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం (బొక్కల గూడెం) వెంకట్రావు పల్లె గ్రామంలో ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం కృతజ్ఞతలు తెలియజేశారు. వర్ధన్నపేట మండలం (బొక్కల గూడెం) వెంకట్రావు పల్లె గ్రామంను పైలెట్ ప్రాజెక్టు లో ఎంపిక చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామంలో మొదటి దశలో ఒక కోటి 25 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిర్మించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో 7 లక్షల కోట్ల రూపాయలు అప్పుడు చేసిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల రూపాయలు 6,500 కోట్ల చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామని తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైన నెరవేరుస్తూ వస్తున్నామని కుల్ల యాకాంతం అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ తో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ వారం చివరిలోగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తారని ఎవరు ఆధర్యపడవద్దని తెలియజేశారు. రైతులకు రైతు భరోసా రుణమాఫీ అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలకు సిద్ధపడ్డారు. ఎవరు ఎన్ని కారు కూతలు కూసిన కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరేది లేదని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్లయాకాంతం తెలిపారు.

## ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించిన అధికారులు



**-సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి టి .రాధిక**

**-మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ**

అక్షర విజేత కొండపాక

తక్కువ నీటితో పండే పంటలు సాగు చేసి ఎక్కువ లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక అన్నారు. మంగళవారం కొండపాకలో పంట పొలాలను సందర్శించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలన్నారు. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు వర్షాలు పడకపోవడం వల్ల భూమిలో నీటి లభ్యత తగ్గిందన్నారు.

తపస్ పల్లి నుంచి కాలువల ద్వారా సాగునీరు అందించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. బోర్లలో నీటి లభ్యత తగ్గి పంటకు సరిపడా నీరు అందించలేకపోతున్నామని దానివలన పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు. పంటలను కాపాడుకోవడం కోసం నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. నీరు అందక కళ్ళముందటే పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరారు.ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ ఏఈఓలు రమ్యశ్రీ , మౌనిక, సుస్మిత రైతులుఉన్నారు.



# ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ భాదితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**-ఎస్ సి, ఎస్ టి వారికి అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ లు అవకాశం కల్పించాలి**

**-ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి.**

**-ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు ఎస్ సి , ఎస్ టి వారి ప్రాంత అభివృద్ధి కొరకే ఉపయోగించాలి**

**-ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి చేసిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్, అధికారులకి అభినందనలు తెలిపిన తెలంగాణ**

**-రాష్ట్ర ఎస్ సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



జిల్లాలో ఎస్ సి,ఎస్ టి అట్రాసిటీ భాదితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జిల్లాలో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ సి, ఎస్ టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ఎస్ సి, ఎస్ టి లకి సంబదించిన భూములపై కేస్ లు త్వరగా పరిష్కరించాలని, పి యమ్ అజయ్ పథకం కింద లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేసి వారి బోర్లు ద్వారా భూములకి సాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, ఎస్ సి, ఎస్ టి వారికి ఎంప్లాయ్ మెంట్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ లలో అవకాశం కల్పించాలని సూచించారు.ఇటీవల పరువు హత్యకి గురైన మాల బంటి అలియాస్ కృష్ణ కేసు గురించి చైర్మన్ మాట్లాడుతూ పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు కి ప్రతిపాదనలు పంపాలని, నిందుతులకి వెంటనే శిక్ష పడేలా చూడాలని,బాధితరాలైన భార్గవి కి ఉద్యోగం, ఇల్లు, పెంక్షన్, భద్రత, వ్యవసాయ భూమి లాంటివి కల్పించాలని సూచించారు.ఇట్టి కేసు విషయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చాలా మంచిగా పనిచేసి భార్గవికి వెంటనే ఆర్థిక సహాయం చేసారని, కేసులో పురోగతి తెస్తున్నారని తెలిపారు.ఎస్ సి కార్పొరేషన్ ద్వారా దళిత బంధు రాని అర్హులైన 8 కుటుంబాలకి వెంటనే అందేలా చూడాలని అన్నారు.పోలీస్ లు స్టేషన్ కి వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాద గా కూర్చోబెట్టి మాట్లాడితే సగం కేసు పూర్తి అవుతుందని,ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం పై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్ ఐ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ ఐ లు పౌరహక్కుల దినోత్సవం కి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు కేవలం ఎస్ సి, ఎస్ టి ప్రాంతాలలో మాత్రమే ఉపయోగించాలని సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని వివిధ శాఖలచే ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి,సంక్షేమం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ చైర్మన్ కి వివరిస్తూ జిల్లాలో 10.99 లక్షల మొత్తం జనాభా లో 2.08 లక్షల ఎస్ సి జనాభా, 1.41 లక్షల ఎస్ టి జనాభా ఉన్నారని తెలిపారు. 27 బాలుర వసతి గృహలలో 1554 మంది అలాగే 11 బాలికల వసతి గృహాలలో 1137 మంది ఉంటున్నారని తెలిపారు. 13 ప్రభుత్వ సొంత హాస్టల్స్ ఉన్నాయని వాటి మైనర్ మరమ్మత్తులకోసం కోటి రూపాయలు మంజూరు చేసి బాగు చేపించామని,విద్యార్థులకి నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్,బెడ్ షీట్స్,ఆర్ ఓ ప్లాంట్ ద్వారా త్రాగు నీరు ఏర్పాటు చేశామని జిల్లాలోని సోషల్ రెసిడెన్షియల్ స్కూల్ , ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు,హాస్టల్స్ లను ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నామని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఒక్క అవకాశం ఇచ్చి మరలా జరిగితే అట్టి వారికి తప్పును బట్టి షోకాజ్ నోటీస్ లు, సస్పెండ్ లాంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంబేద్కర్ ఓవరసీస్ విద్య నిధి పథకం ద్వారా ఒక్కరికి 20 లక్షల చొప్పున ఇప్పటి వరకు 103 మందికి మంజూరు చేశామని 287 వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.ఎస్ సి కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా చేయుతనిచ్చుటకి ఇప్పటి వరకు జిల్లాలో 3788 లబ్ధిదారులకి 4261.40 లక్షలు మంజూరు చేయటం జరిగిందని,పి యమ్ అజయ్ పథకం ద్వారా మైనర్ ఇరిగేషన్ ద్వారా 3 యూనిట్స్, ఆర్థిక చేయూత కొరకు 39 యూనిట్స్ కొరకు 32.83 లక్షలు మంజూరు అయినాయని, పైలెట్ ప్రాజెక్ట్ కింద 789 పాలు ఇచ్చే జంతువులు కి సబ్సిడీ కింద 17.25 లక్షలు మంజూరు అయినాయని,స్కిల్ డెవలప్ మెంట్ కింద 210 %ంఎ, ర్% నిరుద్యోగులకు 6 బ్యాచ్ లలో శిక్షణ ఇవ్వటం జరిగిందని తెలిపారు. దళితబందు పథకం ద్వారా 2568 మందికి గాను 2560 మందికి 33.125 కోట్లు ఇచ్చామ్మని, భూమి కొనుగోలు పథకం కింద జిల్లాలో 46 మంది రైతులకి 6.58 కోట్లతో 128.13 ఎకరాలు ఇచ్చామని డిస్ట్రిక్ట్ ఇన్నోవేషన్ పథకం ద్వారా 256 ముందుకి 3.48 కోట్లు సబ్సిడీ మంజూరు చేశామని తెలిపారు.ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద 155 లబ్ధిదారులు కి 171.10 ఎకరాలు ఇవ్వటం జరిగిందని అట్టి లబ్ధిదారులుకి రైతు భరోసా పథకం కూడా అమలు చేస్తున్నామని,జిల్లాలో 954 పాఠశాలలో 12,214 ఎస్ సి విద్యార్థులు, 6191 ఎస్ టి విద్యార్థులు ఉన్నారని, 3806 ఉపాధ్యాయులలో 613 ఎస్ సి, 349 ఎస్ టి వారు ఉన్నారని, 123 మంది ఎస్ సి, 61 టీచర్లకి పదోన్నతి కల్పించామని తెలిపారు జిల్లాలో 232ఎస్ సి, ఎస్ తో అట్రాసిటీ కేసులకి 169 కేసులు ఛార్జి షీట్ చేయటం జరిగిందని తెలిపారు.జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఎస్ సి, ఎస్ టి లబ్ధిదారులకి మైక్రో, స్మాల్ ఇండస్ట్రీస్, మీడియం ఇండస్ట్రీస్ కేటాయించటం జరిగిందని టి ప్రైడ్ ద్వారా ఎస్ సి 97 యూనిట్స్, ఎస్ టి 349 యూనిట్స్ మంజూరు చేశామని అబ్కారి శాఖ ద్వారా ఎస్ సి వారికి 10,ఎస్ టి వారికి 3 షాప్స్ కేటాయించామని తెలిపారు. ఎస్ హెచ్ జి లలో ఎస్ సి వారు 23209, ఎస్ టి వారు 20584 మంది ఉన్నారని, ఎస్ సి 26811,ఎస్ టి 17429 మందికి పింఛన్స్ ఇస్తున్నామని తెలిపారు.మాలబంటి అలియాస్ కృష్ణ కేసు వివరిస్తూ భార్గవి విద్య అర్హత మేరకు సర్టిపికెట్ పరిశీలించి ఉద్యోగం కల్పిస్తామని, కేసారం లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, వారి ఇంటి వద్ద 8 సి సి కెమెరాలు ఏర్పాటు చేశామని, పోలీస్ భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 25 జిల్లాలలో సమావేశంలు నిర్వహించమని ఇంత చక్కగా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ మంచిగా ఎస్ సి, ఎస్ టి సంక్షేమం పై పిపిటి, బుక్ లెట్ తయారు చేసింది సూర్యాపేట జిల్లా కలెక్టర్ మాత్రమే అని అభినందిస్తు ఇలాగే అధికారులు కష్టపడి జిల్లాను అభివృద్ధి లో ముందంజలో ఉంచాలని తెలుపుతూ కలెక్టర్ ని ఘనంగా చైర్మన్, సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎస్ పి కే నరసింహ,అదనపు ఎస్పి నాగేశ్వరావు, కమిషన్ సభ్యులు రాములు నాయక్, శంకర్, ఎస్ సి అభివృద్ధి అధికారి లత, ఎస్ టి అభివృద్ధి అధికారి శంకర్, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి శ్రీనివాస్ నాయక్, యల్ డి యమ్ బాపూజీ,జి యమ్ సీతారాం నాయక్,డి ఎస్ పి లు, ఆర్డీఓ లు, తహసీల్దార్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డి ఆర్ డి ఎ సీసీ పర్యవేక్షణలో కాలం గడుపుతున్న డ్వాక్రా మహిళా సంఘాలు..!

అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఏపి ఎం ఆరోగ్యం బాగాలేక డిప్యూటేషన్ పై డి ఆర్ డి ఏ కు.రెండు నెలలుగా ఖాళీగా ఉన్న నేలకొండపల్లి “ఏపి ఎం,పోస్టు.డ్వాక్రా సంఘాల పనితీరుపై ప్రభావం.సీనియర్లకు అవకాశం ఉండదా.ఉంటే నిబంధనలు అడ్డుగా,మారాయా పొదుపు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు లింకేజీ లోన్లు శ్రీనిధి ధాన్యం కొనుగోలు లాంటి కార్యక్రమాలు డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి మహిళలను ఆర్థికంగా నిలదొక్కునేందుకు అవకాశం కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతూ ప్రతి ఏడాది డ్వాక్రా సంఘాలను ఆర్థిక పరిపుష్టి గా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యం. కానీ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి ఖమ్మం డిఆర్డిఏ ఫామ్ సెక్షన్లో డిప్యూటేషన్ లో ఉన్న సిసిని నేలకొండపల్లి ఏపిఎం గా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు సదరు ఏపి ఎం వేరే మండలంలో సీసీగా విధులు నిర్వహిస్తూ పాలేరు కస్టర్ సీసీగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో ఇన్చార్జిగా వేస్తే వేరే మండలం ఏపిఎం లేదా నేలకొండపల్లి మండలంలోని సీనియర్ సిసికి బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ గతంలో వినిపించింది. కానీ సుశీల సంఘం ఈ నిర్ణయాలను వ్యతిరేకించిన గాని యధావిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందించినప్పటికీ చర్యలు తీసుకోలేదని పలువురు డ్వాక్రామహిళా సంఘాల బాధ్యులు ఆరోపిస్తున్నారు. కాగా ప్రజావాణి ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం నేలకొండపల్లి మండలంలో ఆరుగురు లోప్యారా లీగల్ సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది ఉన్నట్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం సీనియర్లుగా పరిగణలోకి తీసుకోరనే సమాచారం ప్రకారం తెలుస్తోంది. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో రెండు నెలలుగా ఏపి ఎం పోస్టు ఖాళీగా ఉండటంతో డ్వాక్రా సంఘాల మహిళలు బాధ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇన్చార్జిగా కొనసాగిస్తే వేరే



మండలం కు చెందిన ఏపిఎం లేదా నేలకొండపల్లి మండలంలోని సీనియర్ సీసీలకు బాధ్యతలు అప్పగించాలని పలువురు కోరుతున్నారు. డ్వాక్రా సంఘాలను సమన్వయ పరచడం నెలనెలా పొదుపు శ్రీ శక్తి ఇతర కార్యక్రమాలు ఏపీఎం పర్యవేక్షణలో కార్యకలాపాలు సమన్వయపరుస్తూ చేయాల్సి ఉంటుంది. మండలంలో డ్వాక్రా సంఘాలలో కీలకమైన ఏపి ఎం పోస్టు గత రెండు నెలలుగా ఇంచార్జి పర్యవేక్షణలో కొనసాగటం డి ఆర్ డి ఏ ఇతర కస్టర్లలో సదరు ఇంచార్జ్ పనిచేయడం వలన డ్వాక్రా సంఘాల కార్యకలాపాలకు అవరోధంగా మారిందని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ స్పందించి నేలకొండపల్లి మండలంలో పూర్తిస్థాయి ఏపీఎం పోస్టును భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నదని పలువురు మహిళలు డ్వాక్రా సంఘాల బాధ్యులు కోరుతున్నారు. కాగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 25 మంది ప్రస్తుతం ఏపిఎం లుగా విధులు నిర్వహిస్తున్నారు.

# మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు







**-మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి.**

**-అనుకోని అతిధి గా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు.**

**-కేజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

అక్షర విజేత వైరా:

అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు.మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూపేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్దికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు. మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేని ని కలిసిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి



అక్షర విజేత వర్ధన్నపేట

నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన తూల్ల రవి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కలిశారు. మంగళవారం హనుమకొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, ఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ



అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో స్వామి వారి పర్వదినమైన మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది,తమ ఇష్ట దైవమైన ఆంజనేయ స్వామి దర్శనానికి భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రసాదాలు తీసుకొని తిరుగు ప్రయాణం అయ్యారు.



# మున్సిపాలిటీ వార్డులలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పొలిటికల్ జేఏసీ,యుగంధర్ గౌడ్

అక్షర విజేత పెబ్బేర్

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లోబడుల అసంపూర్తి నిర్మాణాలుపిల్లల చదువులకు ఇక్కట్లుపెబ్బేరు ఎస్సై ఆగడాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాపేద ప్రజల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు మార్నింగ్ వాక్ లో రాచాల యుగంధర్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు గత ప్రభుత్వ హయంలో నిర్మించ తలపెట్టిన స్కూళ్ల భవన నిర్మాణాలు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని,దీంతో ఒకే గదిలో అన్ని క్లాసుల విద్యార్థులకు బోధన చేయడంతో వారి చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని,ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి భవనాలు పూర్తి చేయిస్తే విద్యార్థులకు చక్కని బోధన అందుతుందని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గ్రామాలు, పట్టణాల్లో సమస్యలను తెలుసుకొనేందుకు చేపట్టిన మార్నింగ్ వాక్ లో భాగంగా ఆయన మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 5, 6 వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా కిష్టారెడ్డిపేట వేణుగోపాల స్వామి అలయం, చెలిమిల్లలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం కిష్టారెడ్డిపేట స్కూలును పరిశీలించారు. ఒకే గదిలో 101 మందికి బోధిస్తుండటంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడును ఫోన్లో విచారించగా.. స్కూలు బిల్డింగ్ బిల్లులు రాక మధ్యలోనే ఆగడంతో తప్పని పరిస్థితుల్లో అందరినీ ఒకే దగ్గర కూర్చోబెట్టి బోధిస్తున్నామని చెప్పారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా చెల్లిమిల్ల ప్రైమరీ స్కూల్ ప్రేయర్ సమయంలో విజిట్ చేయగా అక్కడ ఇద్దరు టీచర్లు హాజరుకాకపోవడంపై ఆరా తీయగా హెచ్ఎం కింది స్థాయి టీచర్లను కాపాడే విధంగా సమాధానం చెప్పారని అన్నారు. అదేవిధంగా స్కూలు బిల్డింగ్ ను పరిశీలించి కొద్దిసేపు విద్యార్థులతో మాట్లాడారు. బిల్డింగ్ అసంపూర్తి నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు వివరిస్తామని చెప్పారు.అక్కడి నుంచి 6 వ వార్డులోని గాంధీనగర్లో పర్యటించి అక్కడి కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో సీసీ రోడ్లు వేయడం సంతోషించాల్సిన విషయమే అయినా డ్రైనేజీ లేక పోవడంతో వర్షాకాలం నీళ్లన్నీ ఇళ్లముందు ఆగి ఇబ్బందులు పడుతున్నామని చెప్పగా గత ప్రభుత్వ హయాంలో అన్నీ సగం సగం పనులే జరిగాయని తమ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినాయకనగర్ వద్ద ఉన్న డీలర్ షాపునకు వెళ్లి డీలర్ తో మాట్లాడారు.పర్యటనలో చెలిమిల్ల గౌడ కులస్థులు రాచాలను కలిసి గ్రామంలో ఉన్న 6 గురు లైసెన్సుదారులు తమను కల్లు అమ్మనివ్వడంలేదని దీని శాశ్వత పరిష్కానికి కృషి చేయాలని కోరగా.. చెలిమిల్ల కల్లు మాముల పంచాయతీలో రాష్ట్ర కేబినెట్ పదవిలో ఉన్న ఒక



నాయకుడు జోక్యం చేసుకున్నారని, కొన్నేళ్లుగా గౌడ కులస్థులు కల్లు అమ్ముకోకుండా జీవనాధారం కోల్పోతుంటే ఆయన మధ్యలో వచ్చి సమస్య పరిష్కారం కకుండా అడ్డుపడుతున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని చెప్పారు.పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నం. 455, 456 లలో కొందరు బీసీలు ప్లాట్లు కొని హద్దు రాళ్లు పాతుకుంటే పెబ్బేరు పట్టణానికి చెందిన ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నరసింహరెడ్డి, వర్ధన్ రెడ్డి సెక్రటేరియట్లో హెూం శాఖ విభాగంలో ఉద్యోగివాటిని పీకేసి ప్లాట్ల యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు రాచాలకు చెప్పారు. ఆ ఇద్దరు రాళ్లు పీకేసిందే కాకుండా ఉల్టా ప్లాట్ల యజమానుల మీద పెబ్బేరు ఎస్సైతో కుమ్మక్కై క్రిమినల్ కేసులు పెట్టించారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూపెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఆగడాలు ఒక అద్దంటూ లేదు రోజురోజుకు ఎక్కువయ్యాయని, ప్రతి దాంట్లో కలుగజేసుకొని తప్పు చేసిన వారికి కొమ్ము కాస్తూ వారిచ్చే డబ్బులకు ఆశపడి బాధితులకు నరకం చూపిస్తున్నారని ఫైర్ అయ్యారు.రాష్ట్ర డీజీపీకి ఎస్సై చిట్టా మొత్తం తీసుకెళ్లి ఆయనపై చర్యలు తీసుకునేదాకా తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్, మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ రాచాలకు మద్దతు తెలిపి సన్మానించి, సర్వాయి పాపన్న చిత్రపటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు రాఘవేందర్ గౌడ్, నరసింహ యాదవ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు,దేవర శివ,నాగరాజు యాదవ్, తెలుగు నాగరాజు, సురేందర్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## తాళం వేసిన ఇంట్లో బంగారం నగదు చోరీ





అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని విద్యానగర్ లో అస్మా సుల్తానా 6 వ తేదీ రోజుల క్రితం తన కుటుంబంతో కలిసి జగిత్యాల లోని వారి బిడ్డ ఇంటికి ఫంక్షన్ కి వెళ్లి సోమవారం ఉదయం 10 గంటలకు తిరిగి వచ్చేసరికి

ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టబడి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.బీరువాలో ఉన్న 5 తులాల బంగారు,25 వెలు నగదు చోరీకి గురైనట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## దళిత బహుజనులు ఆత్మ గౌరవ పోరాటాలకు సిద్ధం కావాలి

**-పొరిక సామాల్ నాయక్ సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆత్మ గౌరవ పోరాటాలు చేయకుండా రాజ్యాధికారం కావాలని కోరుకుంటే అది అసాధ్యమని పొరిక సామాల్ నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 78 ఏండ్ల స్వతంత్ర భారతం లో బీసీ లది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నదని, దేశం లో 90% జనాభా గల దళిత బహుజన వర్గాలు బ్రతుకు, తెరువు పోరాటం తప్ప రాజ్యాధికార పోరాటం చేయలేదని బీసీలు అంబేద్కర్ ను తమ నాయకులు గా భావించలేదని దళిత, గిరిజనులను అంటరాని వారిగానే చూసారని అన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ముందు కూడా బీసీ యుద్ధ బేరి పేరుతో సభ నిర్వహించి కోట్ల రూపాయలు ఖర్చు చేసి 6000వేల ఓట్లు నమోదు చేసి మా హవా నడుస్తుందని గెలుస్తామని విర్ర వీగినా, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లు కర్రు కాల్చి వాత పెట్టిన సంగతి అందరికీ తెలిసిందేనని ఇప్పటికైనా బీసీలు రాజ్యాధికారానికి రావాలంటే ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కలిసి ఆత్మ గౌరవ పోరాటాలు చేయాలని న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక సామల్ నాయక్ సూచించారు.

## వి5 విలేకరి తోగరి శంకర్ కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలి

### -సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

జయశంకర్, భూపాలపల్లి జిల్లా, బుద్దారం గ్రామానికి చెందిన వి5 స్టాఫ్ రిపోర్టర్ తోగరి శంకర్ గుండెపోటు తో సోమవారం నాడు మృతి చెందటం బాధాకరమైన విషయమని ములుగు జిల్లా సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు అన్నారు. శంకర్ ములుగు జిల్లా లో నిరంతరం ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు అధికారుల ద్రుష్టి కి తీసుకొని పోయి, సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించే వాడని రవిగౌడ్ , వెంకటేశ్వర్లు అన్నారు. సమయం సందర్భం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఎప్పటి కప్పుడు ప్రభుత్వం ద్రుష్టి కి ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా వి5 ఛానల్ ద్వారా తీసుకొని పోయే వారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే శంకర్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదు కోవాలని రవిగౌడ్ ,వెంకటేశ్వర్లు కోరారు. ప్రమాదాలు జరిగి నప్పుడు కొన్ని సార్లు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తుందని ప్రభుత్వానికి, ప్రజలకు నిరంతరం వారదిగా సమయం, సందర్భం లేకుండా పని చేస్తున్నా కలం కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఇప్పటి కైనా ఎన్నికల ముందు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అన్నారు.

## పట్టుబడ్డ అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు



అక్షరవిజేత బయ్యారం

అక్రమ మార్గంలో త్వరగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కొందరు అడ్డదారులు పడుతున్నారు.అధికారుల కళ్లు గప్పి అక్రమ మార్గాల్లో గంజాయిని స్మగ్లింగ్ చేస్తూ అడ్డంగా పట్టుబడుతున్నారు.ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు సమీపంలో ఏజెన్సీ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం ఉండడంతో ఒరిస్సా,ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి రవాణా చేయడం సులభంగా మారింది.ఏజెన్సీ జిల్లాల నుంచి గంజాయి అక్రమ రవాణా యద్దేచ్చగా సాగుతోంది.అధికారులు,సిబ్బంది ఎన్ని కఠిన చర్యలు,పటిష్ట నిఘా ఏర్పాటు చేసినప్పటికీ స్మగ్లర్లు గంజాయి వ్యాపారం సాగిస్తున్నారు.సులభంగా కోట్లు కూడా పెట్టుకోవాలని అత్యాశతో రవాణా చేస్తున్నారు.పోలీసులకు పట్టుబడినప్పుడు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది.అయినా కూడా అవేవీ లెక్కచేయకుండా సినిమాలు చూసి అక్రమార్కులు ఇన్స్పైయర్ అవుతున్నారో లేదంటే స్మగ్లర్లను చూసి సినిమాఆలు తీస్తున్నారో తెలియదు గానీ,సినిమా స్టైల్లో జరుగుతున్న అక్రమ రవాణా,స్మగ్లింగ్ కేసులు మాత్రం పోలీసులతో పాటు సామాన్య ప్రజల్ని షాక్ అయ్యేలా చేస్తున్నాయి.మంగళవారం బయ్యారం మెయిన్ రోడ్ నందు ఎస్సై వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్మిస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా బ్యాగును కలిగి ఉండడంతో వెంటనే ఇద్దరిని అదుపులో తీసుకొని పరిశీలించగా అందులో సుమారు 20 కేజీల గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు.సంతోష్ నాయక్ ఒడిశా 27 సంవత్సరాలు,అర్జున్ దాస్ సిరిసింగి గ్రామం ఒడిస్సా రాష్ట్రం34 సంవత్సరాలు గంజాయి సరఫరా చేస్తున్నట్లుగా నిందితులను బయ్యారం ఎస్సై గుర్తించారు.అనంతరం స్వాధీనం పరుచుకున్న గంజాయిని సీజ్ చేసి నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించి సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు

### - ప్రొఫెసర్ కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షుడు సంజీవ్ గౌడ్



అక్షర విజేత, తాండూరు

తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు పార్టీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. గీత రచయిత, కవి డాక్టర్, అందెశ్రీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులపై ఉన్న అక్రమ కేసులను వెంటనే తొలగించాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందెశ్రీ కోదండరాం విన్నవించడం జరిగింది తదితర అంశాలపై చర్చించడం జరిగింది

## గంజాయి రవాణా, వినియోగం కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన కోదాడ పట్టణ పోలీసు. ఇద్దరు పరారీ.






**-సూర్యపేట జిల్లా పోలీసు కార్యాలయం**

**- అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి రూ.1,00,000/- విలువ గల 9 కేజి ల 860 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం.**

**-జిల్లా పోలీసు కార్యలయం నందు మీడియా సమావేశం నంధు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె .నరసింహ ఐపీఎస్**

**- గంజాయి సరఫరా చేసేవారి, వినియోగిస్తున్న వారి సమాచారాన్ని ఇవ్వాలి.**

**- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము.**

**- సమాజంలో డ్రగ్స్ నిర్మూలనలో పౌరులు, ప్రజలు బాగస్వామ్యం కావాలి.**

**- అలవాటుగా గంజాయి సరఫరా చేసేవారిపై సామాజిక భద్రతలో భాగంగా పీడీ యాక్ట్ నమోదు చేసి ఎక్కువరోజులు జైలులో ఉండాలా కృషి చేస్తాం.**

**- కె .నరసింహ ఐపీఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా.**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

జిల్లా ఎస్పీ నర్సింహా ఐపిఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యలయం నందు అధనపు ఎస్పీ నాగేశ్వరావు, కోదాడ డివిజన్ డీస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము తో కలిసి మీడియా సమావేశం నంధు కేసు వివరాలు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆంద్రా కృష్ణ జిల్లాకు చెందిన ఏ 1 నింధితుడు మల్లెద వెంకట వంశీ మరియు ఏ 2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని తక్కువకు తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్ లు చేసి ఈ పాకెట్లను హైదరాబాద్ లో గంజాయి అలవాటు ఉన్న వారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకుని ఎన్టీఆర్ కృష్ణ జిల్లా పెనమూరు మండలానికి చెందిన ఏ 3 నింధితుడు చౌరగుడి తేజ తో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్ కు బస్ లో వెళ్తూ మార్గ మధ్యలో అనగా కోదాడ శివారులోని ఉన్న దుర్గాపురం %ఠ% రోడ్ వద్ద బస్ దిగి రోడ్ ప్రకన ఉన్న మామిడి తోట లోకి సంపత్, హేమన్ నర్సింహా సాయి, కృష్ణ చైతన్య, భాస్కర్ లతో కలిసి వెళ్ళి వారికి గంజాయి త్రాగడానికి ఇస్తుండగా నమదగిన సమాచారం పై తేది 10-03-2025 రోజున మధ్యాహ్నం 1 గంట సమయంలో కోదాడ టౌన్ ఎస్ఐ సైదులు వారిని పట్టుకున్నారు. ఇట్టి కేసులో ఏ1 మల్లెడ వెంకట వంశీ మరియు ఏ2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నారు అని ఎస్పీ తెలిపినారు. పరారీలో ఉన్న ఇద్దరు నింధితులను పట్టుకోవడానికి పోలీస్ తీమ్స్ ఏర్పాటు చేశామని ఎస్పీ అన్నారు. గంజాయి విలువ 1,00,000/- మరియు ఐదు సెల్ ఫోన్ల విలువ సుమారు 60,000/- మొత్తం విలువ 1,60,000/- రూపాయలు ఉంటుందని అంచనా వేయడం జరిగింది.

గంజాయి సంబంధించిన కేసుల్లో నిందితులు అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే సామాజిక రక్షణలో భాగంగా పీడీ యాక్ట్ నమోదు చేసి ఎక్కువరోజులు జైలులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం అని ఎస్పి తెలిపినారు. గంజాయి సరఫరా చేసిన వినియోగించిన అది చట్టపరమైన నేరము, దీనికి సంభందించి పౌరులు, ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలుపవచ్చు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పి గారు అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రజలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అలాగే విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాము గంజాయి నిర్మూలనలో ప్రజలు పౌరులు అందరూ భాగస్వామ్యం కావాలని పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.సదరు నేరస్థున్ని పట్టుబడి చేసిన దాంట్లో కోదాడ టౌన్ ఎస్ఐ ఎస్.కె సైదులు, ఎస్సై లింగయ్య, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాస్, వి.రామ రావు, కానిస్టేబుల్స్ సతీష్ నాయుడు, యెల్లారెడ్డి , యస్.కె ఫరీద్, శివ కుమార్ మరియు నాగేంద్ర బాబు, పర్యవేక్షణ చేసిన సిఐ టి.రాముని పోలీస్ అధికారులు ఎస్పీ అబినందించినారు.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు**

3: చౌరగుడి తేజ వయసు: 21 సం. వృత్తి: కార్ టెక్నీషియన్, పెనమలూరు మండలం ఎన్టిఆర్ కృష్ణ జిల్లా.

4: ఉమ్మడిశెట్టి సంపత్ కుమార్ వయసు: 20 సం. వృత్తి: టాటా కాపిటల్ మైక్రో ఫైనాన్స్ లో లోన్ ఆఫీసర్, ఎన్టిఆర్ కృష్ణ జిల్లా.

5: పాలపర్తి కృష్ణచైతన్య వయసు: 21 సం., వృత్తి: ఎల్అంప్ బీటి కంపెనీలో ఆప్రింటీస్షిప్ వర్క్, పామర్రు మండలం, ఎన్టిఆర్ కృష్ణ జిల్లా.

6: ఖాజా నాగ వీర భాస్కర్ రావు, వయసు: 23 సం., వృత్తి: ఎల్అంప్ బీటి కంపెనీలో ఆప్రింటీస్షిప్ వర్క్, విజయవాడ(అర్బన్),ఎన్టిఆర్ కృష్ణ జిల్లా.

7: ఈడే హేమన్ నర్సింహా సాయి వయసు: 22 సం. వృత్తి: స్టూడెంట్, గుడివాడ గ్రామం మరియు మండలం, ఎన్టిఆర్ జిల్లా.

**పరారీలో ఉన్న నింధితులు.**

1: మల్లెద వెంకట వంశీ పామర్రు మండలం కృష్ణ జిల్లా మరియు

2: గోకులముడి ఆనంద్ వణుకూరు గ్రామం పెనమలూరు మండలం కృష్ణ జిల్లా పరారీలో ఉన్నారు.

## కొండగట్టు పవిత్ర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం







అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో పవిత్యోత్సవాలు రెండవ రోజు మంగళవారం ఘనంగా నిర్వహించారు, పవిత్రోత్సవాల కార్యక్రమంలో స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.పవిత్ర ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వేద పండితులు ఘన స్వాగతం పలికారు ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకుని అనంతరం ఆలయం ముందున్న యాగశాలలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు.ఆలయ ఈవో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వదించారు.కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్,శంకర్,హరినాథ్,రామాంజనేయులు,తిరుపతి,సతీష్,శ్రీను పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

## బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలు







అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై స్వయంబుగా శేషావతారంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, (పద్మావతి) బీబీ నాంచారి ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు 12-3-2025 నుండి16-3-2025 నిర్వహించబడుతుందని.14-03-2025 శుక్రవారం రోజున రాత్రి 8 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం జరుగును, కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహా ఘట్టాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కార్య నిర్వహణ అధికారి, వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ తెలియజేశారు






# విప్లవ కమ్యూనిస్టు యోధుడు ప్రతిఘటన పోరాట సారధి,







**-కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్ను**

**-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**-కామ్రేడ్ పిపి, కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు**

అక్షర విజేత ఖమ్మం :

ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న( మంగళవారం) కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు.

ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది.ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ గారు, తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వరరావు గారు, ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ సూక్ష్మస్థాయిలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కి చెందినవాడు. అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంథాని విశ్వసించి అమలు జరిపాడు. ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లింది. 1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్దాలకు అసత్యలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయటపెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్కు ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. వీరిని షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శనాత్మక మద్దతూ కాదు. ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు.సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జుర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసు తీర్పు కులదురహంకారులకు చెంపపెట్టు...

**-ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి...**

**- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు**




అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

మిర్యాలగూడలో కుల దురహంకార హత్యకు బలైన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసు తీర్పు కుల దురహంకారులకు చెంపపెట్టు లాంటిదని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పేట్ల స్కైలాబ్ బాబు అన్నారు. లిఈరోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎంవిఎన్ భవన్ లో ప్రణయ్ తీర్పు పై చర్చ గోష్టి కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతతూ నల్గొండ జిల్లా మిర్యాల గూడలో 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేశారని అన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపియ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. కోర్టులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రణయ్ తీర్పు ఉందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు.నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఇటీవల సూర్యాపేటలో కూడా వడ్లకొండ కృష్ణను అతి కిరాతకంగా హత్య చేశారని ఈ కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ళ హస్సన్, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి, ప్రముఖ కార్టూనిస్ట్ పల్లె మనిబాబు, శిరంషెట్టి ఆనంద్, పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు, నవ తెలంగాణ ఇన్చార్జి వెంకట్ రెడ్డి,నాగయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి దేవయ్య,కాశిమల్ల వెంకటనరసయ్య,బోయిల్ల అఖిల్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్ ప్రజా నాట్య మండల జిల్లా నాయకులు నందిపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లుకు ఐడి కార్డులు జారీ చేసిన ఎమ్మెల్యే జారే

**- ప్రతి కార్యకర్త బాధ్యతారహితంగా పని చేయాలి**

**నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



అక్షర విజేత దమ్మపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మమ్మపేట మండలం గండుగలపల్లి క్యాంపుకార్యాలయంలో టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నెం సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పార్లమెంట్ టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వీరాపురం రామ్ లక్ష్మణ్.ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చీకటి. శ్రీనివాసరావు.అధ్యక్షతన అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ.చేతుల మీదుగా నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాల కోఆర్డినేటర్లు. 1.దమ్మపేట మండలం, సయ్యద్ అహ్మద్ రషీద్

2.అశ్వారావుపేట మండలం
నరదల మణికంఠ

3.అన్నపురెడ్డిపల్లి మండలం
భూక్య చెన్నారావు

4.ములకలపల్లి మండలం సోయం నాగరాజు

5.చంద్రుగొండ మండలం బడుగు. వెంకటేష్

ఈ ఐదు మండలాల కో-ఆర్డినేటర్లకు ఈరోజు సోషల్ మీడియా ఐడెంటిటీ కార్డులు,మరియు 5 లక్షల ప్రమాద భీమా ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు,పెన్ డ్రైవ్,డైరీ లను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్ సహాకారంతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ఐక్యతతో ముందుకు వెళ్లాలి







**-ఎడవల్లి లో ముదిరాజులఆత్మీయ సమ్మేళనం**

**-ముఖ్యఅతిథిగ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్**

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూరు మండలం ఎడవెల్లి గ్రామంలో మన ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీ నివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్ హాజరై మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు రాజుల వలే ఉండాల్సిన అవశ్యకత ఎంతో ఉందని వెనకబడిన ముదిరాజులందరూ కూడా ఐక్యత ముందుకు వెళ్లాలని బిసి డి లో ఉన్న ముదిరాజులను బీసీ ఏ నాకు మార్చడం కొరకు ప్రతి ఒక్కరు కంకణ బదులుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్రం మొత్తం కూడా మక్తల్ నియోజకవర్గం వైపు చూస్తుందని ఎందుకంటే మక్తల్ నియోజకవర్గం లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యే మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి అనే అన్నారు, రాష్ట్రంలో ఉండే ప్రతి ముదిరాజు సామాజిక వర్గం అభ్యున్నతి కొరకు అందరూ ఐక్యతతో పాటు పడదామని పిలుపునిచ్చారు, రాష్ట్ర కమిటీ ఆదేశాలతో ప్రతి గ్రామంలో మండలాల్లో నూతన ముదిరాజ్ కమిటీలను మత్స్య కార్మిక సంఘాలను ఎన్నిక చేయడం జరుగుతుందని గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరు కూడా ఐక్యతతో అందరూ కలిసిమెలిసి కమిటీలను ఎన్నుకోవాలని అన్నారు, ప్రతి కార్యక్రమంలో నవీన్ ముదిరాజ్, మాజీ సర్పంచ్, రామకృష్ణ, ఏడివాలి శ్రీనివాస్, ఆంజనేయులు, రాము వెంకటేష్ , రమేష్ ఆశప్ప శ్రీధర్ తోపాటు ముదిరాజ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,